## ఆర్టీసీ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డులు



ఆర్టీసీ ఉద్యోగులకు నగదు పురస్కారం అందిస్తున్న సురేశ్ చౌహాన్

**బోడుప్పల్, జూన్11:** ఆర్టీసీ ఉద్యోగులు ఆదాయమే లక్ష్యంగా విధులు నిర్వహించి సంస్థ అభివృద్ధికి దోహదపడాలని సికింద్రాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ సురేశ్‌చౌహాన్ అన్నారు. మంగళవారం బోడుప్పల్ పరిధిలోని చెంగిచర్ల ఆర్టీసి డిపోలో నిర్వహించిన ఆదర్శ ఉద్యోగుల అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంతో సంస్థకు భారీగా ఆదాయం తగ్గిన నేపథ్యంలో ఆ లోటును పూడ్చడానికి ఉద్యోగులు సంస్థకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఇందన పొదుపు, అధిక ఆదాయం తీసుకువచ్చిన కండక్టర్లకు ప్రగతిచక్ర అవార్డులతో పాటు నగదు పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ కవిత, అనందరావు, సాయిసుబ్రహ్మణ్యం, సత్యన్, కుబేరుడు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## విత్తనాల కంపెనీలు, డీలర్ల వద్ద తనిఖీలు



శామీర్‌పేట మండలంలో తనిఖీలు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్ టీమ్ సభ్యులు

**శామీర్‌పేట, జూన్ 11:** విత్తనాల విక్రయంలో అక్రమాలను సహించేది లేదని ఏడీఏ వెంకట్‌రాంరెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం పర్యటించి విత్తన కంపెనీలు, డీలర్లు, షాపుల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని, గుర్తింపు పొందిన కంపెనీల విత్తనాలు అమ్మలన్నారు. విత్తనాలు కొన్న రైతులకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని, అధిక ధరలకు అమ్మినచో కేసులు నమోదు చేస్తామన్నారు. రైతులు పంట కాలం ముగిసే వరకు రశీదు, విత్తన ప్యాకెట్ భద్ర పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ అధికారి ఎన్.జానయ్య, విత్తన ధ్రువీకరణ ప్రత్యేక అధికారి మహేశ్ బాబు, రవికిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతపట్ల అవగాహన



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ సీఐ శివశంకర్ గౌడ్

**నేరేడ్‌మెట్, జూన్ 11:** నిర్లక్ష్యంగా అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్లే అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మల్కాజిగిరి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శివశంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం సైనిక్‌పురి భవన్స్ కళాశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ట్రాఫిక్ సీఐ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడంతో పాటు వేగ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన చేశారు. ప్రతి ఒక్క విద్యార్థినీవిద్యార్థులు ట్రాఫిక్‌రూల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో భవన్స్ కళశాల అధ్యాపకులు రాము, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవు



మౌలాలి డివిజన్‌లో అక్రమ నిర్మాణాను కూల్చివేస్తున్న దృశ్యం

**మేడ్చల్, జూన్ 11:** మేడ్చల్ మున్సిపాలిటీ పాలిటీ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులు కొరఢా ఝులిపించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో శివాలయం రోడ్డు జరుగుతున్న అక్రమ నిర్మాణాలను టీపీవో రాధాకృష్ణ ఆధ్వర్యంలో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతుల్లేకుండా అక్రమ నిర్మాణాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**మౌలాలి డివిజన్ పరిధిలో..**

**మల్కాజిగిరి:** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధిలో అక్రమంగా నిర్మించిన భవ నాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు మంగళవారం కూల్చివేయించారు. ఈ కార్యక్రమంలో తుల్జాసింగ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి



ఉప్పల్ పీహెచ్‌సీలో సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ గీతా ప్రవీణ్.

**రామంతాపూర్, జూన్ 11:** రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, డాక్టర్లు, సిబ్బంది నిబద్ధతతో పనిచేయాలని స్టాండింగ్ కమిటి మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ స్పష్టం చేశారు. మంగళవారం ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో అభివృద్ధి కమిటీ సమావేశం డాక్టర్ సౌందర్యలత అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులను ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధికి వాడాలన్నారు. డాక్టర్ సౌందర్యలత మాట్లాడుతూ ఆసుపత్రిలో ఫ్యాన్లు, కుర్చీలు, మరుగుదొడ్లకు డోర్స్,సరిగా లేవన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ కరుణాదేవి,సూపర్‌వైజర్ భోగప్రకాష్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**మేడ్చల్, జూన్ 11 :** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని అత్వెల్లి చెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన మహారాష్ట్రకు చెందిన షేక్ అమీర్ మృతి చెందిన విషయం తెల్సిందే. ఆర్థిక లేమి కారణంగా మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించలేని పరిస్థితి ఏర్పడటంతో దాతల నుంచి కుటుంబ సభ్యులు సాయాన్ని అర్థించారు. ఇందుకు స్పందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు రఫీ రూ.15వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు.

# కాలనీల సమగ్రాభివృద్ధికి కృషి

- పాఠశాలల్లో సౌకర్యాలు కల్పిస్తాం
- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



హెచ్‌బీకాలనీ డివిజన్ చైతన్యనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్



ఎమ్మెల్యేను సన్మానించిన చర్లపల్లి డివిజన్ లక్ష్మీఫైడ్ కాలనీ నూతన కమిటీ నాయకులు

**చర్లపల్లి, జూన్ 11:** నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురం లక్ష్మీఫైడ్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ నాయకులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని, కాలనీల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. లక్ష్మీఫైడ్ కాలనీలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, ముఖ్యంగా కాలనీలో డ్రైనేజీ, తాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు పారిశుధ్య నిర్వహణ మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, జంగారెడ్డి, ఉపాధ్యాక్షుడు ఉపేందర్‌గౌడ్, నర్సింహారెడ్డి, వీరేశం, ముత్యాలు, వైకుంఠం, విజయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**చైతన్యనగర్ పాఠశాలలో సౌకర్యాలు కల్పనకు కృషి**

**మల్లాపూర్:** మీర్‌పేట, హెచ్‌బీకాలనీ డివిజన్, చైతన్యనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్‌తో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, చైతన్యనగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో తన సొంత నిధులతో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీరు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ అంజయ్య, నాయకులు జంపాల్‌రెడ్డి, సాయికుమార్, నవీన్‌గౌడ్, నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ**

**రామంతాపూర్:** అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రామంతాపూర్ ఆర్టీసీ కాలనీకి బీఆర్ఎస్ నాయకుడు మోహన్‌బాబును మంగళవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్‌రెడ్డి,నాగేశ్వర్‌రావు.పవన్‌కుమార్,సురేశ్,మల్లికార్జున్,వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకుడు మోహన్‌బాబు పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

## యాదవబస్తీ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు



కాప్రాడివిజన్ యాదవబస్తీలో పర్యటించి సమస్యలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ స్వర్ణరాజ్

**కాప్రా, జూన్ 11:** కాప్రాడివిజన్ యాదవబస్తీ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆ డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజు అన్నారు. మంగళవారం యాదవబస్తీలో జీహెచ్ఎంసీ, జల మండలి అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీలో భూగర్భడ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, ఇప్పటికే ఉన్న మ్యాన్‌హోల్స్ కవర్లను కొత్తవి ఏర్పాటు చేయడం, తీసిన సిల్ట్‌ను వెంటనే తొలగించాలని, మ్యాన్‌హోల్స్‌లో పేడను వేయకుండా తరలించడం, వీధుల్లో ఉన్న చెత్తను, డెబ్రిస్‌ను వెంట వెంటనే తరలించాలని సంబంధిత అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. వీధిదీపాల ఏర్పాటు, పలు ప్రాంతాల్లో త్రీఫేజ్ లైన్ల ఏర్పాటు, విద్యుత్ తీగలకు తగలకుండా కొమ్మలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఎలక్ట్రికల్, హార్టికల్చర్ అధికారులకు సూచించారు. బస్తీవాసులు సూచించిన స్థలంలో కమ్యూనిటీహాల్ ఏర్పాటుకు నిధుల మంజూరు కోసం కృషిచేస్తానని స్థానికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈఈ అభిషేక్, జవాన్లు రామకృష్ణ, కృష్ణ, జలమండలి సిబ్బంది, గాంధీనగర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జి.సత్యనారాయణ, నాయకులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను రక్షించాలి



పోచారం మున్సిపాలిటీ పార్కు స్థలంలో మొక్కను నాటి నీరుపోస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి.

**ఘట్‌కేసర్,జూన్11:** పోచారం మున్సిపాలిటీ పార్కు స్థలంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు మంగళవారం మొక్కలు నాటారు. మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు యంనపేట్ గ్రామంలోని సర్వే నంబర్ 137,138 వేంకటేశ్వర కాలనీ వెంచర్‌లో కేటాయించిన దాదాపు 8వేల గజాల పార్కు స్థలంలో చైర్మన్ కొండల్‌రెడ్డి,కమిషనర్ వేమన రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది 5వందల మొక్కలునాటారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీకి చెందినఅన్ని పార్కులను అభివృద్ధి చేసి మొక్కలు నాటామని అన్నారు. నాటిన ప్రతి మొక్కను రక్షించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్,కౌన్సిలర్లు రాజశేఖర్,రవీందర్,కోఆప్షన్ సభ్యుడు అక్రం అలీ,నాయకులు శేఖర్ ముదిరాజ్,కాశ య్య, శ్రీనిస్,నర్సింహ,వార్డు ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు



కాలనీలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తదితరులు

**చర్లపల్లి, జూన్ 11:** చర్లపల్లి డివిజన్‌లో వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో సోమవారం రాత్రి కురిసిన వర్షాలతో డ్రైనేజీ సమస్యలు వచ్చిన కాలనీల్లో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి మంగళవారం పర్యటించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని కాలనీల్లో వర్షాలతో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని, కాలనీల్లో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులలో వర్షం నీరు నిలువకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని, డివిజన్‌లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వర్క్స్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, నాయకులు బాల్‌రెడ్డి, సత్తెమ్మ, నవనీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీంలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న మేయర్ వెంకట్‌రెడ్డి

**పీర్జాదిగూడ, జూన్ 11:** వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వరదలతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పడికప్పుడు చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమిషనర్ త్రిలేశ్వర్‌రావుతో కలిసి అధికారులు, వార్డు ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకుండా మూడు షిఫ్ట్‌ల్లో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీంలను ఏర్పాటు చేశామన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను గుర్తించి సూచిక బోర్డులు , ఓపెన్ నాలాల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి క్షేత్రస్థాయిలో ఎప్పటికపుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కారు దగ్ధం

**శామీర్‌పేట, జూన్ 11:** కారులో మంటలు చెలరేగి, దగ్ధమైన సంఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. చెన్నై నుంచి డిచ్‌పల్లికి వెళ్తున్న కారు బాహ్య వలయ రహదారి మీదుగా వెళ్తూ సాయంత్రం శామీర్‌పేట చేరుకుంది. శామీర్‌పేట వద్దకు రాగానే కారులో పొగలు వచ్చాయి. గుర్తించిన ప్రయాణికులు వెంటనే బయటకు వచ్చారు. వారు బయటికి వచ్చిన కొద్ది సమయానికే మంటలు చెలరేగాయి. కారు పూర్తిగా దగ్ధమైంది. ప్రయాణికులు మంటలు చెలరేగడానికి ముందే బయటికి రావడంతో ప్రాణాపాయం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి, అగ్ని మాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. ఈ మేరకు పోలీసు సిబ్బంది కేసు నమోదు చేశారు.

## రేషన్ బియ్యం పట్టివేత

**శామీర్‌పేట, జూన్ 11:** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని మంగళవారం రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శామీర్‌పేట ఆర్ఐ, సిబ్బందితో కలిసి మంగళవారం బొమ్మరాశిపేట ఓఆర్ఆర్ సర్వీసు రోడ్డులో వాహన తనిఖీలు చేపట్టారు.అటుగ వచ్చిన మహింద్రా వాహనాన్ని తనిఖీ చేయగా 19 క్వింటాళ్ల రేషన్ బియ్యం 50 సంచుల్లో అక్రమ తరలిస్తున్నట్టు గుర్తించారు. డ్రైవర్ బానోత్ సంతోష్‌ను విచారించగా నాగాయిపల్లి తండా వాసి ఎలాంటి అనుమతులు లేకుండా రేషన్ బియ్యాన్ని నేరెడ్‌మెట్ ప్రాంతంలో కొనుగోలు చేసి, మూడుచింతలపల్లి పరిసరాల్లో అమ్ముతున్నట్టు తేలింది. వాహనాన్ని, బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆర్ఐ ఫిర్యాదు మేరకు శామీర్‌పేట పోలీస్‌లు కేసు నమోదు చేశారు.

## గుర్తింపులేని పాఠశాలపై చర్యలు చేపట్టాలి

**ఉప్పల్, జూన్ 11:** విద్యాశాఖ నుంచి గుర్తింపులేని పాఠశాలలపై చర్యలు చేపట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఉప్పల్‌లోని మాస్టర్ మైండ్స్ పాఠశాల వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ ప్రతినిధులు ధర్మేంద్ర, సత్యప్రసాద్ మాట్లాడుతూ గుర్తింపులేకుండా కొన్ని పాఠశాలలు అడ్మిషన్లు తీసుకుంటున్నారని, వాటిపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉప్పల్ ప్రాంతంతోపాటు, పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు చేపట్టేవరకు పోరాటం చేస్తామన్నారు. నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోని అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు శ్రీకాంత్, శేఖర్, కిరణ్, కల్యాణ్, మాజీద్, మహేష్, పాల్గొన్నారు.

## భగీరథపై ఇంటింటికీ సర్వే

**శామీర్‌పేట,జూన్11:**అధికారులు, సిబ్బంది మిషన్ భగీరథపై ఇంటింటి సర్వేను యాప్ ద్వారా పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో మమతభాయి సూచించారు. శామీర్‌పేట గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను మంగళవారం ఆమె పరిశీలించారు. ప్రతి ఇంటికి తిరిగి కచ్చితమైన సర్వే చేపట్టాలన్నారు. నీటి సమస్య ఉన్న చోట గుర్తించి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మౌనిక, కారోబార్లు, బిల్ కాలెక్టర్లు పాల్గొన్నారు.

**కీసరలో...**

**కీసర:**కీసరలోని భగీరథ నీటి సరఫరాపై జరుగుతున్న ఇంటింటి సర్వేను మంగళవారం ఎంపీడీవో గ్యామా పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గంగన్న,సిబ్బంది,బిల్‌కలెక్టర్లుపాల్గొన్నారు.

## నిధుల కుంభకోణంలో బిల్ కలెక్టర్ అరెస్టు

**ఘట్‌కేసర్,జూన్11:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో జరిగిన నిధుల కుంభకోణానికి ప్రధాన సూత్రదారి కె.హేమంత్ కుమార్‌ను ఘట్‌కేసర్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు సీఐ సైదులు కథనం ప్రకారం.. 2023 సంవత్సరంలో జరిగిన మున్సిపాలిటీ నిధుల ఆడిట్‌లో నిధుల కుంభకోణం జరిగినట్లు గుర్తించి కమిషనర్ సాబేర్ అలీ సంబంధిత అధికారులకు, స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2021 నుంచి 2023 వరకు పన్నుల రూపంలో వసూలు చేసిన డబ్బులను మున్సిపాలిటీ బ్యాంక్ ఖాతాలో జమచేయకుండా బిల్ కలెక్టర్‌గా పని చేసిన హేమంత్ దాదాపు రూ.3కోట్లను దారి మళ్లించాడు.దీంతో కమిషనర్ చేసిన ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు హేమంత్‌ను ఉద్యోగం నుంచి తొలగించారు. అప్పటి నుంచి పోలీసులు దర్యా ప్తు కొనసాగిస్తున్నారు.మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ సైదులు తెలిపారు.

## నలుగురు అదృశ్యం



హేమలత (ఫైల్)



ఇద్దరు పిల్లలతో హారిక (ఫైల్)



సౌజన్య(ఫైల్)

**పీర్జాదిగూడ, జూన్11:** వేర్వేరు చోట్ల ముగ్గురు అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... బోడుప్పల్ లెక్చరర్ కాలనీకి చెందిన మోడెం హేమలత(36) గృహిణి. ఈనెల 8న ఉదయం తన హోండా ఆక్టీవాపై ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేదు. మంగళవారం మేడిపల్లి పోలీసులకుఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**తల్లితో సహా ఇద్దరు పిల్లలు..**

పీర్జాదిగూడ శ్రీరామ ఆర్టీసీ కాలనీకి చెందిన అజ్మీర మహేశ్ భార్య హారిక (25) స్థానికంగా కూలిపని చేస్తుంది. ఈనెల 8న హారిక తన ఇద్దరు పిల్లలు తన్షిక (4), జ్ఞానిత(3)తో కలిసి ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు వారి ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో మంగళవారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**పరీక్ష రాసేందుకు వెళ్లిన యువతి ..**

**జవహర్‌నగర్:** పరీక్ష రాసేందుకు వెళ్లిన యువతి అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు కథనం ప్రకారం...

జవహర్‌నగర్‌లోని మోహన్‌రావుకాలనీలో నర్మెట్ట సాయికుమార్ కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నాడు. సాయికుమార్ సోదరి సౌజన్య(21) సికింద్రాబాద్‌లోని మహబూబా కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం పరీక్షలు రాసేందుకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో సౌజన్య ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యా దు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 'లయోలా' వద్ద ఎంఎంటీఎస్ స్టేషన్ నిర్మిస్తాం..

**మల్కాజిగిరి,జూన్11:** రైల్వే ప్రయాణికుల సౌకర్యం కోసం కొత్తగా రైల్వేస్టేషన్‌ను నిర్మించడానికి రైల్వే శాఖ సహకారంతో సాధ్యమవుతుందని రైల్వే, బస్ ట్రావలర్స్ అసోసియేషన్ కార్యదర్శి నూర్ అన్నారు. మంగళవారం అల్వాల్ సర్కిల్ లయోలా కాలేజీ వద్ద ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని రైల్వే రిటైర్డ్ అధికారులతో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఎంటీఎస్ స్టేషన్ సాధన సమితి అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కీసరలో భారీ వర్షం

**కీసర, జూన్ 11:** కీసర మండలంలో భారీ వర్షం పడింది. సాయంత్రం కురిసిన వర్షానికి రోడ్లన్నీ ఒక్కసారిగా జలమయమయ్యాయి. రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుంటల్లో నీరు చేరాయి. వర్షాలతో రైతులు చాలా సంతోషంగా ఉన్నారు.

## రాధక్క మరణం తీరని లోటు



రాధక్క(ఫైల్)

**జవహర్‌నగర్, జూన్ 11:** విప్లవ కారుల ఐక్యతకు ఊపిరినిచ్చిన రాధ క్క మర ణం పార్టీకి తీరనిలోటని, ఆమె ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి అనుబంధ ప్రజా సంఘాలు నాయకులు అన్నారు. గోదావరి ప్రతిఘటన పోరాట నిర్మాత కామ్రేడ్ చంద్రాపుల్లారెడ్డి సతీమణి రాధక్క అలియాస్ నిర్మలక్క (80) మంగళవారం ఆమె నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఐఎఫ్‌టీయూ(శ్రామిక స్పందన) జాతీయ కార్యదర్శి షేక్ షావలి, రైతుకూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబాబు, ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కన్వీనర్ సంపంగి పద్మ, సీపీరెడ్డిలు రాధక్క మృతికి సంతాపం ప్రకటించారు.

## కండ్లకోయ మత్స్య కార్మిక సంఘం నూతన కమిటీ

**మేడ్చల్ రూరల్, జూన్ 11:** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ గ్రామ మత్స్య కార్మిక సంఘం నూతన కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కమిటీ అధ్యక్షుడుగా శ్రీకాంత్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడుగా శివ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా సుధాకర్ ముదిరాజ్‌తో సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు రాజేందర్, వెంకటేష్, మత్స్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Date: .06.2024, Place: Hyderabad.

All are hereby informed that my client Sudi Venkat Reddy, S/o. S.Balreddy, R/o. Palivela Post, Palivela, Nalgonda District, Telangana State, from its owner by Name Smt. Badam Rama Kumar, W/o. Sri Badam Balakrishna, in respect of purchase of open Plot bearing No. 171, admeasuring 470 Sq.yards, land in Sy.Nos. 1100, 1102, 1103 and 1104, situated at Medchal Village and Mandal, Medchal-Malkajgiri District, Telangana State, said property is bounded by:- North: Plot No. 170; South: 60' wide Road; East: 30' wide Road; West: Plot No.156.

If anyone is/are having any right, title, possession or any kind of objection and adverse claim over the schedule property/Plot No. 171 shall dispatch a reply in writing to us along with attested xerox copies of supporting documents within 7 days from the Date of the general publication of this notice, if no claims are received within the time specified, our clients will complete the transaction as per the sale proceedings deeming that there are no claim, claims received after the time fixed by this notice will not be examined as time is the essence of contract between our client and their vendors.

Sd/- **ROYYALA THIRUPATHAIAH,**
Advocate
#1-71/2, 2nd Floor, Bhavana Building, Prabathnagar, Chaitanyapuri, DSNR, Hyderabad-60.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that, my client has entered into an Agreement of Sale to purchase the Open Land admeasuring 605.0 Sq. Yards, or 505.78 Sq. Mtrs, in Sy. Nos. 10/ఇ/3/అ/2, situated at **Mandaipally Village**, Shamirpet Mandal, Medchal-Malkajgiri District, and bounded by: NORTH: Land of Eashwaramma & Others, SOUTH: Neighbors Land, EAST: Neighbors Land, WEST: 60' Wide Road to Mandaipally, from its owner/Pattadar namely Gaddam Pandurangum Shridhar S/o. Late Gaddam Narsimulu Pandurangum, R/o. H.No. 10-5-516, Sai Nagar, Thukaramgate, North Lalaguda, Secunderabad, Hyderabad, for valuable sale consideration and also paid substantial amount as sale consideration. Any person or persons has got any objections or adverse claims and interest in respect of the above transactions he/they shall contact the undersigned with all the relevant documents within (3) days from today. Thereafter No-Claims shall be entertained and my client shall proceed with further sale proceedings.

Place: Hyderabad
Date: 11-06-2024

**Sd/- M. BHEESHMA CHARY**
ADVOCATE
OFFICE : D.No. 3-2-1/2, 1st Floor, Star Motor Works Buildings, Nimboliadda, Kachiguda, Hyderabad-27
(M) : 9441223721, (O): 24740431

**PUBLIC NOTICE**

Date: 12-06-2024

Public is hereby informed that my Client Smt. Yeruva Maria Chinni W/o. Yeruva Rayapu Reddy, aged about 34 Years, Housewife, R/o. H.No. 10-4-83, Vemulawada, Karim nagar, Telangana State, intend to take Mortgage loan on her own property i.e. the Residential House bearing No.1-5-12/320, on Plot No. 32, in Survey Nos. 35, 36 & 37, admeasuring 204.00 Square Yards or equivalent to 170.54 Square Meters, situated at "Old Alwal", Alwal Village, under GHMC Alwal Circle, Malkajgiri Mandal, Ranga Reddy District, now Newly formed as Alwal Mandal, Medchal-Malkajgiri District, bounded by: North: South:House No.1-5-12/319; South: Plot No.1-5-12/321; East: 30'-0" WIDE Road, West: House No.1-5-12/311 which has been purchased by her vide registered document No. 2902/2021 registered at SRO, Vallabhnagar. Public is hereby further informed that if anybody have any sort of objection for the above mortgage loan or anybody has any interest, title, right or claim in the above said property they can inform me or can meet me with proofs at the below given address or can call me within 10 days.

**Sd/- K. HARI BABU, Advocate**
H.No.4-32-41/130/58/A, Sainagar (W). Near Allwyn Colony, Kukatpaly (PO), Hyderabad-500072
Ph.No. 9948108151